
# విముక్తి

నటరాజ్ ముక్కామల



దేవుళ్ళకి... దేవతలకూ కూడా డబ్బు లేని వాళ్ళంటే లోకువేనేమో!

అప్పటికే తన విధి నిర్వహణలో నిమగ్నమవబోతూ, ఈ బీద జీవితాలలో తన వెలుగును నింపాలా వద్దా అన్న సందిగ్ధంలో ఎర్ర బట్టలు కట్టుకుంటున్నాడు తూర్పు కొండల వెనక నుంచి ప్రయాణమవుతూన్న భానుడు.

రాత్రంతా కుండపోతగా కన్నీళ్ళు కారుస్తూనే ఉన్న వర్షాదేవి అలిసిపోయి, అప్పుడే తన 'ఆరున్నొక్క' రాగానికి స్వస్తి పలికింది. [illegible] మీద పునాదులు లేకుండా నిలబడ్డ పూరి గుడిసె వాలుగు వైపులా ఆ కన్నీరంతా రొచ్చుగా పారాడుకుంది పక్షులు తమ గూళ్ళను వదిలే వేళకి.

తన సొంతం అని చెప్పుకోడానికి కూడా వీల్లేకుండా తాకట్టులో తలదాచుకొన్న గుడిసె గుమ్మానికి తడికె తలుపును అడ్డంగా లాగి, బయటకు అడుగు వెయ్యబోతూంటే లోపల్నుంచి పదినెల్ల పసిగుడ్డు ఏడుపు వినిపించింది మల్లికి.

'ఈ పిలుపుండే ఆలీసమైపోయింది... ఇంకా ఆలీసంగా ఎల్తే ఏం మిగులుద్దో ఏ...' అన్న భయం, అనుమానం మనసులో తారట్లాడుతున్నా, తనను తీర్చుకు పుట్టిన పసిది పిలుస్తూంటే వెయ్యాలనుకొన్న అడుగు ముందుకు వేయలేకపోయింది 'తల్లి పేగు'.

వానకు తడిసీ, ఎండకు ఎండీ ఒరుగులా మారి చిరిగిపోయిన ఈతాకుల చాప మీద చిందర వందరగా పడుకొనున్న పలుగురు బిడ్డల్నీ తృప్తిగా చూసుకుంటూ, గుక్కపట్టి ఏడుస్తూన్న ఆఖరి దాన్ని చేతుల్లోకి తీసుకొని ఆ పసిదాన్ని ముద్దుల్లో ముంచెత్తగానే, ఇక తనకే భయమూ లేదన్నట్లు ఆ పిడ్డ చిన్నది కాస్తా ఉన్నట్టుండి నోరు మూసుకుంది.

దాన్ని త్వరగా నిద్రపుచ్చి బయట పడాలని పిల్లను భుజం మీద పడుకోబెట్టుకొని జోకొడుతూన్న పరధ్యానంలో మొగుడి జ్ఞాపకం కళ్ళంబడి నీటిని తెప్పించింది.

ఆ కన్నీటి వెనక స్పష్టంగా ప్రత్యక్షమవుతూన్న 'మావ' ప్రేమ...

“మల్లీ, రాత్తిరి సూసిన సిన్మాలో నాగేశ్వర్రావు మల్లే నిన్నేను పేమిస్తున్నానే!” అనే గంగులు...

సిన్మాలో హీరోయిన్లా నటించటమంటే ఏమిటో తెలీని అమాయకత్వంతో, నిజంగానే చాలా సిగ్గడిపోయి, తన ఎరుపెక్కిన బుగ్గల్ని మావకు చూపించటానికి మరింత సిగ్గడి మొగుడి పక్కలో ఒక్కున వాలిపోయే మల్లి!

“మా నిజంగా మల్లిపూవంత సక్కంగున్నావే, మల్లీ...” అంటూ నిద్రలోకి ఒరుగుతూ పెళ్ళాన్ని మోటుగా ముద్దెట్టుకొనే మావ...

“నన్నొదిలి ఏడకీ ఎల్లకు, మావా...” మొగుడి చెవి మెత్తగా... మెత్తగా కొరుకుతూ గొణిగే పెళ్ళాం!

కానీ, మల్లి నోచుకున్న నోములు ఫలించేంత [illegible] లేదు.

ఈ ఆడదాని మెళ్ళో ముచ్చటగా మూడు ముళ్ళు వేసిన ఆ మొగోడు పెళ్ళాన్నీ, పిల్లల్నీ, ఆ బంధాన్నీ తెంచుకు వెళ్ళిపోయాడు. మావ రోగానికి మందులిప్పించే తాహతు లేని మల్లి మొగుడి శవం మీద పడి శక్తి నశించే వరకూ గుండె లవిసి పోయేలా ఏడవగలిగిందే కానీ, సతీ సావిత్రంతటి పవిత్రురాలయినా... పాపం అవినీతంత ఎత్తుగా ఎదిగిపోతూన్న ఈ కలియుగంలో పుట్టటం [illegible] లేకపోయింది. అక్కడి యమధర్మరాజును ప్రత్యక్షం చేసుకోగలిగే కన్సల్టేషన్ కెపాసిటీ తన దగ్గర్లేదు కనుక అప్పుడటువంటి ఆలోచనే కలగలేదు, కూడా.

పెరుగుతూన్న పలుగురు బిడ్డల్నీ కడుపులో ఊపిరి పీల్చుకుంటున్న మరో ప్రాణాన్నీ ఎలా పెంచి పెద్ద చేయాలన్న ఆలోచన కూడా కలగ లేదా సమయంలో మల్లికి.

“మా ఇంట్లో పాచిపని [illegible]...” అంటూ [illegible]



నెవిక్
వ్యానిషింగ్ క్రీమ్




దేహపుష్టికి
ఆరోగ్యానికి
పండిత-డి.గోపాలాచార్యులవారి
జీవామృతం
1898 నుండి ప్రసిద్ధి గాంచినది
ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేటు) లిమిటెడ్
మదరాసు

అంబడిపూడి
సెక్సు విజ్ఞాన ప్రచురణలు
1. గర్భముహా — గర్భనిరోధం (40 చిత్రాలతో) 2. గుప్తజ్ఞానం (6000 మంది దంపతుల సమస్యలకు పరిష్కారం) 3. స్త్రీ కోరేదేమిటి? 4. అరచేతిలో వైకుంఠం (అందరిని ఒప్పించడం, మెప్పించడం ఎలా?) 5. కోర్కెలు తీరడానికి 100 మంత్రాలు. 6. భయమెందుకు? (యవ్వన దురభ్యాస బాధితులు) 7. స్వామి అయ్యప్ప. 8. దయ్యాలు చేసే గమ్మత్తులు. రూ. 25/—మనియార్డరు పంపినవారికి పంపబడును. వి. పి. పద్ధతి లేదు.
ముందుగా డబ్బు పంపాలి.
జలజ ప్రచురణలు, విజయవాడ—3

దా గన్నే పాటలా పాడింది పాటిస్తున్నావే ఉంది మల్లి.

"ఈ కరువు కాలంలో ...కే సమయం లేదు. ఏకేం ఇస్తాం, తల్లీ?..." అంటూ ఒక ఇల్లాలు తన అసహ్యతను తానే ప్రశ్నించుకుంది.

"చేతికి దొరికింది మేసుకుపోటానికి నా ఇల్లే దొరికిందా...?" అని నరాలో అయిష్టాన్ని తన దొంగ చూపులో ఆ రెండు మాటల్నే గుంటున్నట్టు నిప్పు సెగదీసింది. మనిషి మహా అన్నీ పడి పోతూ.

"నే సట్టాలి వాళ్ళ కాముస్తాగోరా!.....వయిగురు బిడ్డలకు తిండెట్టాల..!" అని మల్లి ఒకో గొంతుతో పోయింది.

"ఇద్దరికి కన్నా ఎక్కువ పుడితే పెంచటం కష్టం అంటూ, దేశకు ఆరోగ్యం పతనం, ఆ పైన అంతకన్నా ఎక్కువ కళ్ళ జూసే కష్టాన్ని నా ఆయనే, 'ఇంకో బిడ్డ పుట్టేవరకూ ఆగండని ఆయనే, నేనంత మొత్తుకుంటున్నా వినకుండా వాగా నే నంత ప్రేమన్ చేస్తూ, మనస్ఫూర్తిగా కన్నా పెంచ మంచిది?... అందుకే కలిసి గంగలో దూకండి... దేశానికి సగం దరిద్రం తీరుతుంది" అని ఆనా ఉంది ... ఒక ఉచిత సలహా పడేసింది, 'గరీబీ హటావో' నినాదాన్ని అడపదడపే సామ్యవాది గారి సతీమణి.

అందుకు బాధపడలేకపోతున్నట్టు, "నా ఇంట్లో పెట్టినా ఇక్కడే ఈ చేతికి! నీ పెంతా నాకు మాత్రం ఇక్కడే తెస్తు వేయండి, నా ఇంటిని మాత్రం ఒక ధర్మసత్రంగా చేశారు. నీ కాపాడిననంత ఇచ్చా!..." అంటూ మల్లి ... ఆ పూట ... ముహూర్తం ... దప్పులు ... పని ధర్మగుణాన్నంతా తోడే ... 'భాగ్యం పురిటికి పుట్టుకకి ... ఒకపైన ... అవాళ్ళ ... కరువు ... తన ఒళ్ళు పెద్దబోయిందో ... అరణ్యంలో ... ఒకరితో ... ఏ టూరిస్టు కోసమో వాళ్ళతో ... అయినట్టుగా తన మనస్సు ... పక్కనుంచి వెళ్ళింది ... కాలు తెరిచేసుకొని తిరిగే ... ఒక 'బుద్ధిమాణి' ... పెంపుడు ప్రేమ ... ఇప్పుడు ... 'మరింకా ఒక్కో'లా, ఆమె పైన తనకు గల ప్రేమకు ప్రతిగా అతనా పన్నును పళ్ళ కట్టించుకోలేదు. భార్య మాత్రం ఆ పన్ను విజయంగా భావించి క్రికెట్ ఆడేటప్పుడు కార్క్ బాల్ తగిలి ఊడిపోయిందని నమ్ముతోంది.

ఆ హాల్లో అలా అన్నప్పుడు మల్లికూడా అతన్ని చెప్పు తీసుకొట్టాలనిపించేదేమో కానీ—కాళ్ళకవి వేసుకొనే అలవాటు లేకపోవడం వల్ల ఆ ఆలోచనే రాక ఆ పని చేయలేక పోయింది.

మాట్లాడే టాపిక్కుల్లో 'ఇంటికి దీపం ఇల్లాలైనా బూనాన్ని మాత్రం అంగట్లో పెట్టి అమ్ముకొనే అలవాటు లేదు' అంటూ కథానాయిక పల్లింటే సినీ సంభాషణంలా మల్లికూడా తన ఒళ్ళమ్ముకోటా

నికి మనసొప్పక, తన పర్సనికీ ఆధారాలు తీగా ఉన్నా అమ్ముకుంటున్నారో అనాటినుంచీ వృత్తిగా స్వీకరించింది.

పోషిస్తున్నాడు నలుగురికీ నాలుగు మెతుకులు! లేన్నాడు 'నిరాహారదీక్ష' పూనిన నలుగురు బిడ్డల్నీ, ఇంకిపోయిన పాలిండ్లను నోట కరుచుకొని కడుపు నింపుకోవాలన్న ప్రయత్నంలో పోడి, అలసిపోయిన పసిగుడ్డును—చూసుకుంటూ తన కడుపు నింపు కొనే ఆ కన్నీళ్ళూ!

వారం రోజుల క్రితం మేడబాతి వాళ్ళ వీధిలో ఎవరింట్లోనో 'అయిదు రోజుల పెళ్ళి' మహాభట్టుగా జరిగితే, ఈ కరువులో ఎంత "పెద్ద" మొత్తంలో ఖర్చు పెడుతున్నా, అన్నాళ్ళ పెళ్ళి వేడుకలు ఎలా చేయగలుగుతున్నారో ఊహించటానికి ప్రయత్నించేందుకు బుర్ర బద్దలు కొట్టుకోలేదు కానీ, రెండ్రోజుల క్రితం వరకూ బంగారు తీగెల పద్మాసనానికి కరువు లేకుండా పోయినందుకు మాత్రం లోలోపల సంతోషించింది మల్లి.

ప్రతిరోజూ ఇంట్లో సలతనా ఉండి తల్లి జట్టుకు కదల్లేకపోతే, పిల్లలే దగ్గర్లో ఉన్న నాలుగు వీధులూ తిరిగి నిండుగా తిరిగొచ్చారు గూటికి.

'పెరుగుతున్న ఇయ్యాళ పెళ్ళింటికాడికెళ్ళాల.'

ఆ ఉదయం లేస్తూనే నోపికను అరువు తెచ్చు కుంటూ అనుకోంది మల్లి.

'ఇయ్యాళప్పుడే అలిసిపోయింది' అన్న ఆలోచన మల్లి మనసులో తలుపుతూ మెదలగానే, భుజంమీద తల వాల్చి కళ్ళుమూసుకోనున్న పసిదాన్ని పెద్దవాడి సంరక్షణకొదిలేసి, రెండో పిల్లనిం పెండీలమధ్య పడుకోబెట్టి బైటకు వెళ్ళబోయింది.

"అమ్మా!..." అంటూ మూడో నంబర్ మాణిక్యం తల్లి చీరకొంగును పట్టుకొని లాగుతూ శీవి కూర్చొన్నాడు.

'అలిసిపోతుంది...'

"తిండెట్టాల పొద్దు గూకక ముందే వొస్తా..." అంటూ కొడుకు పట్టుకుంచి చీర కొంగును విడి పించుకోవాలని ప్రయత్నిస్తున్న తల్లి ప్రయత్నంలో,రోగిష్టి మారిపాడి ఆయువు తీరిన ప్రాణంలా ఆదిలాపన్నలో ఉన్న ఆ కొంగు ముక్క కాస్తా పుటుక్కున చిరిగిపోయింది. దాన్ని కట్టుకొన్న ఒడిది మల్లి ఎంత అవస్థపడాలో నన్న విచక్షణ లేకుండా.

"సచ్చినోడా!..." కోపాన్ని అణచుకోలేని అసహ నంతో నాలుగు దులిపింది. కానీ, బిడ్డ ఏడుపు చూస్తుంటే పట్టనట్టు పూరుకునేది 'తల్లి పేగు' ఎలా అవుతుంది?

'కన్న బిడ్డలకు కూడెట్టడం చేతనొకపోగా అళ్ళను కొట్టడం ఒక్కటే తనకు చేతైన ఖర్మ....'

'ఈ చెయ్యిరిగిపోనూ!'... ఆ చేతులు నేలకేసి బాదుకున్నాయి. అయినా ఇంకా బాధ తీరలేదు.

"నిగాయమ్మా లాపుసిదిరా... లాపుసిది...." కొడుకును గుండెకు హత్తుకుంటూ కలబ ఏడి పెట్టింది తల్లి.

"అమ్మా...ఏడవొద్దే!..." ఏడేళ్ళ మాణిక్యం తల్లి కళ్ళు తుడిచాడు.

కుదురు పడ్డ మల్లి గుండెను 'అలిస

పోతుంది....' అన్న ఆదుర్దా, భయం ఆవరించుకున్నాయి మల్లిని.

"గోల సెయ్యకండా ఉంటే, ఈసారి మిఠాయిలు తెస్తా...." కొడుక్కి ఆశ లంచం పెట్టి మల్లి అక్కడి నుంచి కదలబోయింది.

"అమ్మా, కర్రయ్యొత్తాడే..." అంటూ మాణిక్యం బిక్కమొహం పెట్టాడు, తల్లిని విడవకుండా.

"కర్రయ్య మిమ్మల్నేం అన్డు... ఏంచేోడు! ఏవన్నా కూస్తే నాతో చెప్పు...." మాణిక్యానికి ధైర్యం చెప్పి, మళ్ళీ పిల్లలెవరూ లేవకముందే ఇంటి నుంచి బైటపడి, ప్రాళ్ళేకి నడక సాగించిన మల్లి మనసులో ఈరేసు గురించిన ఆలోచనలుముసిరాయి!

'పెద్దపట్నంలో మోటరు కింపడి కాలిరగ్గొట్టుకొన్నాడు, పాపం, ఈరేసు! ....'

వెలోజాని క్రితంప్రాళ్ళే మల్లికి కలిశాడు ఈరేసు. ఏ తోడూ లేకుండా కర్రయ్యంతో బతుకుతూన్న ఆ కుంటివాడి ఒంటరి బతుక్కి జాలిపడి, తనలో ఏస్తే చేతనైన సాయం చేస్తూండి జాలిగుండె. ఆ పెన్ను ముద్ద ఆయుదుగురి పిల్లల తల్లన్న నిజాన్ని నమ్మలేక పోయిందా కోరికల పుట్ట అయిన మగ హృదయం!

మల్లి ఆదరణ ఈరేసు ఉడుకు రక్తాన్ని మరింత ఉడికించింది. కానీ, నిప్పుతో చెలగాట మాడితే మాడి మసై పోతావని మనసు హెచ్చరించింది. దహించి వేస్తూన్న కోరికలతో, అందమైన సవూహాలతో వేరే కాపురం పెట్టాడు ఈరేసు.

"మల్లీ, మన్వెందుకిట్టా ఆడుక్కోటం? నా దగ్గర సొమ్ముంది...." ఆమె అడుక్కోటం తనకు చిన్నతనమైనట్టుగా అన్నాడోసారి, ఈరేసు.

"నీ సొమ్ము నా దయ్యా?...."

"నన్ను దీవోణ్ణనుకో..." మల్లి కళ్ళలోకి ఆశగా చూశాడు ఈరేసు.

"అనుకోంగనే అయిద్దా?"... అయిష్టంగా అంది మల్లి.

"నీ ఇష్టం! ఎప్పుడైనా సొమ్మవసరం ఉంటే చెప్పడుగు..." ధైర్యం చెప్పాడు ఈరేసు, అంతకన్నా ఇంకేం అనటానికి ధైర్యం చాలక.

ఎప్పుడైనా పావలో, అర్దో అవసరమొస్తే తీసుకొని, తన దగ్గరున్నప్పుడు దాన్ని మల్లి తిరిగి ఇవ్వబోతే "నే నీకియి అప్పుగా ఈలేదు, మల్లి" అంటాడు ఈరేసు.

ఆ అప్పును తిరిగి తీసుకోమని అతణ్ణి ఎంత బలవంతం చేసినా ఒప్పుకోడు. కృతజ్ఞతను కళ్ళనిండా నింపుకొని తనవైపు చూస్తున్న మల్లిని కన్నార్పకుండా చూస్తూ, ఆ అందమైన చూపుల్లోని తీయదనాన్ని అఖండంగా అనుభవిస్తూ తనను తానే మరిచిపోతాడు.

"మన్వంటే నా కిష్టం, మల్లీ!..." ఆమెకు దగ్గరవ్వటానికి ప్రయత్నించాడు ఈరేసు ఒకసారి.

"నాతో అట్టాటి మాట లనమాకు..." అంది మల్లి, ఆలోచనుకుని.

"నీకూ ఇష్టమయితే చెప్పు..." మాట పూర్తి చేయకుండా మల్లి కళ్ళలోకి మాటిగా చూశాడు ఈరేసు.

ఆ చూపుల తీవ్రతను మల్లి భరించలేక పోయింది.

కానీ, 'పాపం, ఈరేసు సేనా మంచోడు...' అనిమాత్రం మరోసా రనుకొంది. కానీ, 'కర్రయ్య' పిల్లలపాలిటి 'రాచ్చసుడు' అలాఅని, అతనేనాడూవాళ్ళను కొట్ట లేదు, తిట్ట లేదు. వాళ్ళకు ఈరేసునూ... అతని తెగిపోయిన కాలునూ చూస్తేనే వణికిపోయేంత భయం...

"అయ్య పేనుకు నోసుకోని నన్నాయిలు... అళ్ళనెందుకట్టా కసురుకుంటావని మల్లి ఒకసారి అడిగింది.

"అదేంటి, మల్లి: నీ బిడ్డలు నాకు మాత్రం బిడ్డలు కారా?..." అంటూ ఈరేసు ఆమె చేతిని తాకబోతే, మొగుణ్ణి తప్ప మరో మగాడి గాలినైనా ఎరగని మల్లి ఆ స్పర్శ భరించలేక, వణుకుతూన్న తన చేతిని మెల్లగా, భయంగా విడిపించుకుంటూ, 'ఇట్టా ఇంకెప్పుడూ సెయ్యొద్దు...' అన్నట్లుగా అభ్యర్థనగా చూసింది మల్లి, 'పాపం, ఈరేసుకు నేనంటే పేణం కాబోలు' అనుకుంటూ.

'అలిసమై పోతంది....' అన్న భయం తన నీరసాన్ని కూడా మర్చిపోయి నడుస్తూన్న మల్లిని మరింత వేగంగా నడిపిస్తూంది, 'పెల్లోరింటివేపు'.

ఇంకొంచెం జోరుగా గాలివీస్తే హాయిగా ఎగిరి పోయేందుకు సిద్ధంగా ఉన్న ఆ పూరి బైటి తాటాకుల గుడిసెలో... చిరిగిపోయిన ఈతాకుల చాపమీద దొర్లుతూన్న పసిదానికి ఎండిపోయిన ఈతముల్లు సూదిలా గుచ్చు కొంది. బైట బండమీద ఎండ కాచుకుంటూ కూర్చున్న మాణిక్యం దాని ఏడుపు విని, లోపలికొచ్చి పసిదాన్ని ఎత్తుకొని ఓదార్చటానికి ప్రయత్నించాడు.

'ఉహూం... ఏడుపు మాన్నంటే మాన్ను....' అన్నట్టు శపథం పట్టినట్టుగా ఆ చిన్నది మొండిగా వాడికి లొంగకపోగా, మరింత బిగ్గరగా గొంతు చించుకోసాగింది. కోపాన్ని అణుచుకోలేని మాణిక్యం దాన్ని ఒళ్ళు మరిచి నిద్రపోతూన్న సంపెంగి మీదపడేస్తూ, "లేవే... ఇది ఏడుస్తోంది..." అంటూ తొమ్మిదేళ్ళ అక్కను నిద్రలేపి, వాడు మళ్ళీ బైటికెళ్ళి అదే బండమీద తిరిగి చతికిల బడ్డాడు.

తన సుంచి నిద్రను పాడుచేసిన తమ్ముడికి శాపనార్థాలు పెడుతూ, ఆవలిస్తూ లేచిన సంపెంగి గుక్కపట్టి ఏడుస్తూన్న పసిదాన్ని ఒళ్ళో కూర్చొబెట్టుకొని ఆడిస్తూ, దాని ఏడుపు మాన్పించాలని తన శాయశక్తులా ప్రయత్నించింది. అయినా ఆ చిన్నది తన మొండితనాన్ని వదల్లేదు.

ఈ హడావిడికి చికాకు పడుతూ మేల్కొన్న పదేళ్ళ ఎంకటేశం లేస్తూనే, కోపంగా...

"ఏందే నే ఎదవగోల?... సచ్చిన్దానా..." అంటూ, అందర్లోకి పెద్దవాడినన్న అధికారంతో కొన్నాళ్ళుగా తైల సంస్కారానికే నోచుకోని చెత్తలి పీచు లాంటి జుట్టుపట్టుకొని బలంగా లాగటంతో, ఎంకటో అన్న పసిదాన్తో సహా ఆ పక్కనే పడుకోనున్న నాలుగో నంబరు రత్తాలు మీద పడింది సంపెంగి.

తనమీద పిడుగేదో పడ్డట్టు అదిరిపోయి లేచి కూర్చొన్న రత్తాలు బెదిరిపోయి, పసిదానితోపాటు అదీ శ్రుతి కలిపింది.

"సోర్మయ్, ఎదవ పీనుగా" అంటూ ఎంకటేశం దాన్ని గదమాయించడంతో, సంపెంగి ఒళ్ళో కాళ్ళూ చేతులూ కొట్టుకుంటూ ఏడుస్తూన్న పసిది ఇంకా బెదిరిపోయి, తన స్వరాన్ని మరింత పెంచింది.

# అదృశ్య...

శ్వాసకోశం లోని
పవనం కనిపించదు;
పసందైన మల్లెలోని
పరిమళం కనిపించదు

కలం కాగితం కాని హృదయంలోని
కవనం కనిపించదు;
సుకుమార ప్రణయ లతికలోని
సుమదళం కనిపించదు

చరమ సంధ్యా గగనారుణ జలంలో
స్నానం చేసిన మబ్బుల కురుల మాటున
నశించటం లేనే లేదంటే
ససేమిరా నమ్మను

ప్రథమ సంధ్యా ప్రభా రంగస్థలం మీద
ప్రధాన పాత్ర నిర్వహించడానికి
హేమ యవనిక చాటునుంచి రవి
ఇక రానే రాడంటే నమ్మను

కనిపించని దంతా అసత్యమనే
కనుల శక్తి ఎంతో చెప్పండి!
కనిపించిన దంతా సత్యమనే
అనిత్య జగం గూర్చి ఊహించండి!

కాల కరవాల ధారలకు
ఖండ ఖండాలై పోయే బతుకులు
కలకాలం నిలుస్తాయని భ్రమపడి
కఠోర కుఠారం అవుతాడు నరుడు

కనిపించిందంతా సత్యమూ కాదు
కనిపించని దంతా అసత్యమూ కాదు
మనోనేత్రం విప్పలేని మనికందులు
మానవులు!—చదువలేరు అదృశ్య
కావ్యాలు!!

**- డాక్టర్ దాశరథి**

"ఇదేందు కిట్టా ఏడిస్తోంది?.." దాన్ని ఉరుముతూ విసుక్కున్నాడు ఎంకటేశం.

"ఆకలై..." సణిగింది సంపెంగి. అంతలో బైట బండమీద కూర్చొనున్న మాణిక్యం లేచి పరుగెత్తుకుంటూ గుడిసె లోపలికొస్తూ, "కర్రయ్యా..." అంటూ భయంగా సణిగాడు, అప్పసంక చూస్తూ, దెయ్యమేదో తరుముతున్నట్లుగా కంపించి పోయారంతా.

"కుంటోడీయేలప్పుడు ఎందుకొత్తున్నాడు?..." సంపెంగి వంక చూసాడు పెద్దాడు.

"మామెక్కం, తడికేసెయ్!... ఆణ్ణి చూత్తేనే నాకు బయ్యం!" చంకలో పిల్లను సర్దుకుంటూ తమ్ముణ్ణి అర్థించింది సంపెంగి.

కానీ వాడక్కడి నుంచి కదల్లేదు. పసిదాన్నక్కడే దించి, తనే లేచెళ్లి, మామెక్కం నెత్తిమీద ఒకమొట్టికాయ మొట్టి, తడికెను గుమ్మానికి అడ్డంగా లాగొచ్చి, ఏడుస్తూన్న పసిదాన్ని మళ్లీ ఒళ్లోకి తీసుకొని ఒక మూలగా చతికిలబడింది.

"సల్లీ..." బయట నుంచి ఈరేసు కేకేస్తున్నాడు.

లోపల్నుంచి ఎంతకూ సమాధానం రావడం లేదు.

ఒక నిమిషం తరవాత తనే తడికెను తోసుకుంటూ లోపలికొచ్చిన ఈరేసు భయంగా ఒక మూలగా నక్కి కూర్చున్న పిల్లల్నెవర్నీ గుడ్లురిమి చూడకపోయినా, అతని వైపు చూసే ధైర్యం చాలని పిల్లలు ఏమాత్రం కదలికా లేకుండా కళ్ళు మూసుక్కూర్చున్నారు రాతి బొమ్మల్లా.

"ఏందర్రా, నేనంటే ఎందుకంత భయం?..."

ఎంత సౌమ్యంగా మాట్లాడాలని ప్రయత్నిస్తున్నా, ఈరేసు మాట్లాడే తీరు గదమాయిస్తున్నట్టుగానే ఉంటుంది పిల్లలకు.

సమాధానం చెప్పటానికి ఎవరూ ధైర్యం చేయలేక పోతున్నారు.

"మీ యమ్మేడి కెళ్లింది?..."

మౌనమే మళ్ళీ సమాధానం!

ఎంత అణచుకోవాలనుకొంటున్నా, ఈరేసు కోపం బుస్సుమంటూంది.

కర్ర సహాయంతో రెండడుగులు ముందుకేసి, వొంగొని, తల అప్పుడే పైకి ఎత్తబోతూన్న ఎంకటేశం జుట్టు పట్టుకుని, వాడి తలను నెమ్మదిగా పైకెత్తుతూ. "మీ యమ్మేదిరా?" అనడిగాడు ఈరేసు, కోపాన్ని కనబడనీకుండా.

"ఊళ్ళో కెళ్లింది..." నీరు కారిపోతూన్న ఎంకటేశం మాటలు నీరసంగా ఉన్నాయి.

వాడి జుట్టు వదిలి తనూ అక్కడే కూలబడ్డాడు, ఈరేసు, చేతికర్రను పక్కగా పెట్టుకుంటూ.

అతని ఈ ప్రవర్తన ఆ వేళ పిల్లలందరికీ అయోమయంగా ఉంది.

"ఈయాల్టి నుంచి మీరంతా నన్ను 'అయ్యా' అని పిలిచి, నాతో మంచిగా ఉంటే మీకు రోజూ మిటాయిలెత్తిచ్చి పెడతా..." అన్నాడు ఈరేసు, కాసేపయాక.

పిల్లలంతా అతని వైపు వింతగా చూశారు.

"నా అయ్య సచ్చిపోయిండు!" మామెక్కానికి ఎక్కడ లేని ధైర్యం వచ్చిందో అలా అనడానికి.

"అందుకే..." తన ఆంతర్యాన్ని వాళ్ళ కర్థమయ్యేలా మాటల్లో ఎలా పెట్టాలో తెలీటం లేదు ఈరేసుకు.

"మిటాయి లెప్పు తెత్తా?..." రత్తాలు నోరూరింది మిటాయి మాట చెవిన పడేసరికి.

ఈరేసు దాన్ని తన ఒళ్ళో కూర్చో బెట్టుకుని తల నిమిరాడు.

"మీ అందరికీ మంచి బట్టలు కొనిస్తా, రోజూ చాకిలేట్లు తెస్తా... పప్పుండలు కొంటా... సినిమా చూపిస్తా..." అంటూ పిల్లల వంక చూస్తూ చెప్పుకుపోతున్నాడు, ఎలాగైనా ఈ వేళ తను వాళ్ళ మంచితనాన్ని సంపాదించాలని ఆరాటపడుతూ.


'కర్రయ్య' చెప్పే మాటలు నమ్మ శక్యం కాకుండా ఉన్నాయి పిల్లలకు.

అతనిలోని ఆవేళ్టి మార్పు వాళ్ళను పిచ్చివాళ్ళను చేస్తూంది.

"చాకిలేట్లూ...పప్పుండలూ" వాళ్ళ మనసులో తియ్యగా మెదులుతున్నాయి.

"సందేళకల్లా నీకా కీయన్నీ కొనుక్కొస్తా..."

చేతి కర్ర అందుకొని లేస్తూ బయటకు



అడుగులు వేస్తున్నాడు ఈరేసు, పిల్లల హృదయాలను జయించానన్న గర్వంతో.

'సందేశ' కోసం, 'అమ్మ' కోసం ఎదురు చూస్తూ కూర్చున్నాయి పది కళ్ళు!

'రోజు రోజుకూ తనలోనూ శక్తి నశించి పోతూంది...' అలిసిపోయిన మాణిక్యుడు నీరసంగా పడమటుకు చేరుకుంటున్నాడు.

దూరంగా తల్లి రాకను గమనించిన మాణిక్యం,

"అమ్మ!..." అంటూ తను కూర్చున్న చోటు నుంచి ఒక్క ఉదుటున లేచి, మల్లి వస్తున్న వైపుగా పరుగెత్తాడు.

తమ్ముడికన్నా ముందుగా తను తల్లి చేతిలో మూటను అందుకోవాలని ఎంకటేశం కూడా పరుగు పోటీలో పాల్గొన్నాడు. మల్లి చేతిలోని మూటను అందుకొన్న మాణిక్యం దాన్ని విప్పబోతూండగా, ఎంకటేశం దాన్ని వాడి చేతిలో నుంచి లాక్కోటానికి ప్రయత్నిస్తూంటే, ఆ ఇద్దరి పెనుగులాటలకూ తట్టుకోలేని మూట ముడి వూడిపోయి, దాన్లోంచి జారిపడిన గుప్పెడు మెతుకులూ రెండు ఎండిన రొట్టె ముక్కలూ కాస్తా నేలపాల య్యాయి. ఇద్దరూ కిందకు వంగి, ఎవరికి దొరికింది వాళ్ళు అందుకొని, దానికి అంటుకొన్న మట్టిని దులుపుకోసాగారు.

చెమర్చిన కళ్ళతో నీరసంగా ఇల్లు చేరింది మల్లి.

తల్లికోసం కళ్ళల్లో వత్తులేసుకొని కాచు కూర్చొన్న సంపెంగి, రత్తాలూ మల్లి ఖాళీ చేతుల వంక దీనంగా చూశారు. తల్లిని చూసిన పసిది మరింతగా గొంతు చించుకుంటూ ఏడవటం మొదలెట్టింది.

"పిల్లోరంతా ఎళ్ళిపోయారు... ఈయాలేవీ దొరకలేదు...." సంజాయిషీ చెప్పుకుంటున్నట్లు అంటూ, సంపెంగి దగ్గర్నుంచి పసిదాన్ని అందు కొంది మల్లి.

తల్లి చంకలో చోటు చేసుకున్నా, అదీసారి ఏడుపు మానలేదు.

మల్లి తనలోనే ఏడుపునంతా కూడదీసుకుని పంటిదాన్ని తన ముందుతున్న గుండెకు బాధగా అదుముకొంది. తల్లి రవికెను సవరిస్తూ, పాలిండ్లను నోట కరుచుకోవాలని తాపత్రయపడు తూంది పసికూన.

మల్లి కళ్ళు చెమ్మగిల్లాయి.

'ఛీ ఎదవ జనమ! ...కన్న బిడ్డలకు కూడెట్టడమైనా చేతకాని ఎదవదాన్ని!' తనను తాను నిందించుకుంటూ కళ్ళు తుడుచుకుంది మల్లి.

"అమ్మా... కర్లయ్య పప్పుండలు తెస్తున్నాడు. తల్లి ఎందుకు కంట తడి పెడ్తూందో తనకు తెలిసినట్లుగా అంది రత్తాలు.

"అవునా?..." అన్నట్లు సంపెంగి వంక చూసింది మల్లి.

"అవునే... క్రరయ్య సానా మంచోడు." ఈరేసు చెప్పిన విషయం చెప్పింది సంపెంగి.

'ఈయేల ఈరేసేసన్నా లేకపోతే బాబోయ్..' పిల్లలు మెతుకెర్రిగెక్కే కన్నీళ్ళయ్యింది...' అను కొంది మల్లి.



తన చేతికి చిక్కిన ఒక్క రొట్టె ముక్కలు సగం తుంచి, దాన్ని రెండు భాగాలు చేసి సంపెంగికీ, రత్తాలుకూ పంచిపెట్టాడు మాణిక్యం.

"ఆడు దొంగసచ్చినాడ్రా..." అన్నను తిడుతూ తమ్ముడి నుదుటి మీద ప్రేమగా ముద్దు పెట్టింది సంపెంగి.

తన దగ్గర మిగిలిన సగంలో ఒక ముక్క తుంపి తల్లికి ఇవ్వబోతే... మల్లి హృదయం తరుక్కుపోయింది. వాణ్ణి దగ్గరకు తీసుకొని హత్తుకొంది.

"నువ్వు తిను!..." అని వాడి చేతిలో నుంచి రొట్టెముక్కను తీసుకొని కొడుకు నోటి కందిస్తూ అంది మల్లి.

'ఈ కట్టాలెప్పుడు తీరేను?... ఈ పంటి పన్నాసులు ఎప్పుడు పెద్దోలయ్యేను?...'

మల్లి గుండెనిండా దిగులు!

"అమ్మా... క్రరయ్య మంచోడేనా?..." చెమర్చిన తల్లి కళ్ళలోకి చూశాడు మాణిక్యం.

## ఎవరు నేను?

గతాన్ని
ఆ గతంతో తూచే
వర్తమానాన్ని నేను –
ఉభయ సత్య తీరాల మధ్య
నలిగిపోయే
సందేహాల స్రవంతిని నేను
కాలాన్ని, దేశాన్ని కొలిచే
కాంతిరేఖను నేను
అనంతత్వానికి
దైవత్వానికి మధ్య
అయోమయత్వాన్ని నేను –
జననానికి
మరణానికి మధ్య
జీవితాన్ని నేను

– జె. బాపురెడ్డి

"ఏంటి?..." అన్నట్లు చూసింది మల్లి.

"మనకి రోజూ చాకిలేట్లూ...పప్పుండలూ కొని తెస్తున్నాడు... గుడ్డలు కుట్టిస్తాన్నాడు..."

'ఈరేసూ!... ఈ పిల్లలకి నువ్వే గతి!...' అనుకొంది మల్లి మళ్ళీ, కృతజ్ఞతగా.

"అమ్మా, కర్లయ్యెప్పుడొస్తాడు?.." అంటూ రత్తాలొచ్చి తల్లి ఒళ్ళోకూర్చుంది, ఆకలవుతూందని చెప్పలేకా... ఈరేసు తీసుకొస్తానన్నవన్నీ ఎప్పుడు తిందామా అని ఎదురు చూస్తూ.

"క్రరయ్య మంచోడేనా, రత్తి?..." కూతురి తలను ఆప్యాయంగా నిమురుతూ అడిగింది మల్లి, ఈరేసు గురించి ఆలోచిస్తూ.

"ఓ... మంచోళ్ళే" తనను ఆరోజు ఒళ్ళో కూర్చోబెట్టుకొన్న 'చాకిలేట్ల క్రరయ్య' మంచి తనాన్ని సమర్థించింది రత్తాలు.

పిల్లలు ఈరేసునుపొగడటం మల్లికి ఆశ్చర్యమనిపించినా, ఇప్పటికైనా వాళ్ళు ఈరేసు ప్రేమకు పాత్రులయినందుకూ, అతను పిళ్ళను తన స్వంత పిల్లలుగానే చూసుకోవా లనుకుంటున్నందుకూ మల్లి సంతోషించింది.

ఈరేసును గురించిన ఆలోచనలే మల్లి మనసులో మెదుల్తున్నాయి.

పూరంతా మాటు మణిగిన చాలాసేపటి తర్వాత గుడిసె బైట అలికిడైంది.

"మల్లీ..."

ఆలోచనలతో సతమతమవుతూన్న మల్లి చెవులకు ఆ పిలుపు స్పష్టంగా వినిపించింది. పసిదాన్ని మెల్లగా కింద పడుకోబెట్టి, బైటకొచ్చి, "లోనకు రా..." అని ఈరేసును పిలిచింది మల్లి.

"పిల్లలంతా తొంగొన్నట్టున్నారే!... ఆళ్ళకోసం ఇయన్నీ తెచ్చా..." లోపలికొస్తూ సంచిలోని పొట్లాలను మల్లి చేతికి అందించాడు ఈరేసు.

"ఆకలాకలంటూ నీకోసం కలవరిస్తూ, నిన్నకింకిందే అంతా అట్టా ఒరిగి పోయారు.." పొట్లాలను తీసుకుని విప్పుతూ అంది మల్లి.

బిస్కెట్లు.. జిలేబి.. బూంది.

"ఇయ్యన్నీ ఇప్పుడెందుకు? కాసిన్ని నూకలిస్తుంటే గంజి కాసి అందరికీ పోసేదాన్ని. పంటి పన్నాసులు. తిండి తిని రెన్నాళ్లైంది....."

ఆకలితో పడుకున్న పిల్లలను లేపబోతూన్న మల్లిని ఈరేసు వారించాడు.

"ఈయాలప్పుడు నిద్దర్లేపి తినమంటే ఆళ్ళకు తిన్నట్టే ఉండదు. పొద్దున్లేచాక తింటార్లే!..."

ఆ పొట్లాలను తీసుకెళ్ళి మూలనున్న చెక్క పెట్లో పెట్టి, మళ్ళీ వచ్చి ఈరేసు పక్కగా కొంచెం దూరంలో కూర్చొంది మల్లి.

"మల్లీ?.. నువ్వెన్నాళ్లిట్టా అడుక్కుతింటూ బతుకుతావు?.. నీకంత కరువేం పట్టింది?"

ఆలోచనల్తో సతమతమవుతూన్న మల్లికి అతని మాటలు వినిపించలేదు.

"నువ్విట్టా కష్టపడతంటే నే చూళ్ళేను మల్లీ." ఆమె చేతిని అందుకుంటూ అన్నాడు ఈరేసు.

ఉలిక్కిపడ్డ మల్లి మెల్లగా తన చేతిని విడిపించుకోటానికి ప్రయత్నిస్తూ, "ఏంసెయ్య

మంటా?..." అంది ఈరేసు ముఖంలోకి చూస్తూ.

మసక వెలుతుర్లో అతని ముఖ కవళికలు అస్పష్టంగా ఉన్నాయి.

ఆమె చెయ్యి తన పట్టునుంచి జారి పోకుండా ఉండాలని మరింత గట్టిగా పట్టును బిగిస్తూ, "నిన్నేను మనువాడతా మల్లీ!..." అన్నాడు ఈరేసు, తన కోరికనంతా గొంతులో నింపుకొని, ఆవేశంతో.

మల్లి మస్తిష్కం మొద్దుబారుతుండగా, తన చేతిని అతని చేతినుండి విడిపించుకుంటూ, బెదురు చూపులతో అతనివంకే చూస్తూండి పోయింది, రెప్ప వాల్చకుండా.

"నువ్వూ... నీ పిల్లలూ ఇట్టా ఆకలితో మాడి పోతా ఉంటే నీకు మాత్తరం సుకం గుందా?"

మల్లి మనసును మంత్రిస్తున్నట్టున్నాడు ఈరేసు.

ఆమె ఆలోచనలు పరిపరి విధాలుగా పయనిస్తున్నాయి.

"తన బిడ్డలిట్టా సరైన తిండి లేక మాడి సత్తా ఉంటే సొరగం నుంచి ఇయన్నీ సూస్తా ఉన్న మావ మాత్రం సుకంగా ఉండగలడా?...

"మల్లీ, ఇట్టాగేనంటే, నా ఆళ్ళను చూసేది" అని తన్ను నిలేసడగడూ?

తనకు మాత్తరం గుండె తరుక్కుపోటం లేదూ?

ఆడకూన!... ఒంటిగా తనేం సేగల్దు?... రోజా పొద్దు గుంకే వరకూ కాల్లు సలుపెచ్చేలా పూరూరంతా పెదచ్చిసం సేసినా ఆళ్ళకు ఒక పొద్దయినా కడుపు నిండా కూడెట్టలేక పోతా ఉంది... పంటోళ్ళు ఆకలికి ఇల ఇల్లాడి పోతా ఉంటే తన పేణం సచ్చిపోతా ఉంది!... ఆళ్ళ కాళ్ళ మీద ఆళ్ళు ఏనాటికి నిలబడగ్గలు?... తను మాత్తరం ఒంటిగా ఎన్నాళ్ళిట్టా ఈ సంసారాన్ని అట్టకట్టా లడిపోతా ఈడ్చుకు రాగల్దు?...

బగమంతుడు తన్నెన్నాళ్ళిట్టా పరీచ్చిద్దామను కొంటన్నాడు?... ఆడే తన కిన్ని కట్టాలెత్తిచ్చి పడేస్తా ఉంటే తన కింకెవరు సాయం సేసే వోళ్ళు?...

ఆడే ఈ దోవ సూపిత్తన్నాడా!...

ఈరేసు మంచోడు!...

తనంటే పేణం పదల్టానిక్కూడా ఎన కాడ్డు!...

వోళ్ళకోళ్ళం సాయం ఉంటే ఇద్దరికీ కట్టా లుండవ్!... పావం, ఈరేసుక్కూడా ఎవ రున్నారని?...'

కానీ, 'నిన్నేను మనువాడతా...' నన్న ఈరేసు మాటలు గుర్తొచ్చేసరికి మల్లి హృదయం బాధగా మూలుగుతుంది, మావ జ్ఞాపకాలను ప్రతిక్షణం గుర్తుకు తెచ్చుకుంటూ.

మల్లి హృదయం గంగులుకే అంకితమై పోయింది. బ్రతికున్నా, చచ్చిపోయి ఏలోకాల్లోనో తిరుగుతున్నా తను కేవలం మావకు మాత్రమే స్వంతం!

'మావకు అన్నేయం సేలేదు!...'

కానీ, కష్టాల తోటే కాపురం చేస్తూ, పూట గడిచేందుకే మహా యజ్ఞం చేయాల్సొస్తూంటే, ఆ బతుకులే పనిదలై పోక మానవు ఇంకొన్నాళ్ళకు. రోజంతా పూరంతా తిరిగి ఉట్టిచేతుల్తో నీరసంగా తిరిగొచ్చే ఓపిక ఎవరిలో మాత్రం ఎన్నాళ్ళు ఓపిగ్గా ఉంటుంది?

'ఈ పిల్లలు ఎప్పుడు పెద్దోళ్ళకాను?... ఈ కట్టాలన్నీ ఎప్పుడు ఒడ్డెక్కేను?...

తనకాడ డబ్బుందన్నాడు ఈరేసు!... పాపం, అత డెట్టాగూ కట్టంతో కూడిన పనేదీ సేలేడు. ఇద్దరం కలిసి ఏదన్నా చిన్న యాపారం సేత్తే?...'

అయినా ఎంతకూ మల్లి మనసు ఈరేసు ప్రతిపాదనకు అంగీకరించటం లేదు.

పడుకోనున్న పిల్లల వంక పరీక్షగా చూసింది.

ఆ తల్లి ఎండిన గుండెలో మంటలు రగులుతున్నాయి.

'ఈరేసుతో మనువు కొప్పుకుంటే మావ తన్ను ఛెమిస్తాడా?...

వేరే గత్యంతరం లేదు!...

తనేం సేసినా తన సుకం కోసం కాదుగా!... పిల్లల కోసం తను సేసే ఈ పనికి మావ సంతోసించడా?...

మావా!...

నన్నేం సెయ్యమంటావ్!

నేనెట్టాంటి తప్పు సెయ్యను!... మరి పిల్లల గతేం కాను?...

నువ్వాయిగా ఎల్లిపొయ్యావు... నే పిల్లనెట్టా పెంచేవది?....

నువ్వే నా కోదోవ సూపించు, మావా!... నువ్వే సూపించు!...'

పొర్లుకొస్తున్న దుఃఖాన్ని అదుపులో పెట్టుకోలేక బిగ్గరగా వెక్కి వెక్కి ఏడుస్తూంది మల్లి, మావకు తను దూరం కాలేనంటూ.

"మల్లీ, ఎందు కట్టా ఏడుస్తున్నావు?... నేన్లేనూ?..."

మల్లి వర్షిస్తూన్న కళ్ళను ఆప్యాయంగా తుడుస్తూ అన్నాడు ఈరేసు.

ఈసారి మల్లి ఈరేసు కళ్ళల్లోకి సూటిగా చూస్తూంటే, ఆ చూపుల తీక్షణతకు అతను తట్టుకోలేక పోయాడు.



మల్లి చేతుల వంక చూస్తూ ఒక చేతిని అందుకొని పక్కనున్న మల్లెపూల పొట్లాన్ని ఆమె చేతిలో పెడుతూ, ఆ చేతిని మెల్లగా నొక్కాడు ఈరేసు.

మల్లి తన చేతిని విడిపించుకోవాలని ప్రయత్నించలే దీసారి.

ఈరేసుకు మరింత ధైర్యమొచ్చింది!

"మల్లీ!... నా మాటిను!... రేపే సామి సేత అచ్చింతలేయించుకుందాం!..."

కోరిక దహించుకు పోతూన్న ఈరేసు కళ్ళు చింత నిప్పుల్లా ఉన్నాయని మల్లికి తెలీదు. ఎంతోసేపు అంతరాత్మతో ఘర్షణ పడ్డ మల్లి ఈరేసు వంక దీనంగా చూస్తూ, "నన్నన్నేయం సెయ్యకు..." అని మాత్రం అనగలిగింది, వణుకుతూన్న స్వరంతో.

ఆనందంతో పొంగిపోయిన ఈరేసు మల్లి చేతిలో ఉన్న మల్లెపూల పొట్లాన్ని తనే విప్పి, మాలను ఆమె తల్లో తురుముతూంటే, మల్లి కళ్ళు వర్షిస్తున్నాయి.

"నా నిజంగా మల్లిపూవంత సక్కంగున్నావే, మల్లీ!"

ఈరేసు మల్లిని కౌగిలించుకుంటూంటే ఆమె ఒళ్ళు జలదరిస్తూంది...

"రాత్తిరి సూసిన సిన్మాలో నాగేశ్రావు మల్లే నిన్నేను పేమిస్తున్నానే!"

మావ జ్ఞాపకాలు మల్లిని కాల్చుకు తింటున్నాయి!

ఈరేసు మల్లిని తన దగ్గరకు లాగుకుంటూంటే, ఆ స్పర్శను ఆమె భరించలేక పోతూంది.

"వద్దు... ఇప్పుడే నన్ను తాకొద్దు..." బ్రతిమాలింది మల్లి!

"పిచ్చిదానా! ఇంకా మనిద్దరి మజ్జ బేదమే ఉంది?..." అంటూ తన బలాన్నంతా కూడ దీసుకుని, ఇన్నాళ్ళ నిరీక్షణలో పెరిగి పెద్దదయిన తన కోరికనంతా నింపిన తన కౌగిలిలో మల్లిని బంధించాడు ఈరేసు.

అతని కళ్ళల్లోని రక్తనాళాలు ఉబికి వస్తున్నట్లున్నాయి. ఎన్నాళ్ళ నుంచో ఎదురు చూస్తున్న క్షణం చేరువై పోగానే అతనిలోని కామం వేయి తలలు దాల్చింది. మరునాటి వరకు వేచి ఉండమని ఎంత బతిమాలినా లాభంలేక, పొర్లుకొస్తున్న దుఃఖాన్ని దూరం చేసుకోటానికి ప్రయత్నించి విఫలురాలై, ఆ నిస్సహాయ స్థితిలో మౌనంగా ఈరేసు కౌగిలిలో అయిష్టంగానే ఇమిడిపోయింది మల్లి!

'కోపం లేని మావ రూపం... అమితంగా ప్రేమిస్తూన్న ఈరేసు... ఒక చిన్న వ్యాపారం... అందంగా పెరుగుతూన్న పిల్లలు... హాయిగా గడిచిపోతూన్న రోజులు...' మల్లి కలలకు అంతు లేని రాత్రి!...

మళ్ళీ తెల్లవారింది!

ఒళ్ళు విరుచుకుంటూ బద్ధకంగా మేల్కొంది మల్లి! ఒళ్ళంతా నొప్పులుగా ఉంది. లేచిన మరుక్షణం రాత్రి జరిగింది గుర్తొచ్చే సరి [illegible] జలదరించి, ఉలిక్కిపడి కళ్ళు తెరిచి [illegible]

చూసింది...

రాత్రి ఈరేసు వడుకొన్న స్థలం ఖాళీగా వెక్కిరిస్తూంది!...

అప్పుడే వేగాన్ని పుంజుకుంటూన్న గాలి ఈదురుకు పక్కలో రెపరెపలాడుతూ మల్లి కంట పడింది, నలిగిపోయిన మల్లెపూల మధ్యన పది రూపాయల కాగితం!

వణుకుతూన్న చేతుల్తో దాన్ని అందుకుంటూంటే అంతా అర్థమైపోయింది మల్లికి, ఈ లోకంలోని మోసం... దగా... నటన... స్త్రీ విలువ...

అన్నీ అర్థమైపోయాయి చదువూ సంధ్యాలేని మల్లికి!

"మావా!..."

మల్లి హృదయం పగిలిపోయింది!... కట్టలు తెంచుకున్న దుఃఖం దగావడ్డ ఆ స్త్రీని పూర్తిగా తనలో ముంచేసుకుంది.

"నీ ఖలువ పది రూపాయలు!... ఎక్కువడిగినా ఇస్తారు!...." అంటూ మల్లికి ధైర్యం నూరి పోస్తూంది చేతిలోని ఆకలి తీర్చే ఆయుధం! ★




ఓ అందమైన స్త్రీ తన అద్దానికి చెప్పే సాక్ష్యం

ఒకసారి నేను ఖరీదు అయిన స్కిన్ క్రీమును వాడాను. ఖరీదు అయినవన్నీ బాగా ఉంటాయనే ఉద్దేశ్యంతో ఉండే దాన్ని, బసంత్ మాలతిని వాడేంతవరకు. బసంత్-మాలతి — సాంప్రదాయకమైన శాండల్‌వుడ్ ఆయిల్ మరియు లానోలిన్‌తో పాటు ఉంటుంది.

ఖరీదైన క్రీమును వదిలివేసినా నాకు పెద్ద తేడా కన్పించ లేదు. బసంత్ మాలతి తేలికగా ఉంటుంది కనుక త్వరగా చర్మంలో ఇంకిపోతుంది.

నేను ఎక్కువ ఖరీదయిన నైట్ క్రీమును మాని బసంత్ మాలతిని వాడుతున్నాను. అది చర్మంలోకి ఇంకుతుంది, ఎక్కువసేపు రక్షణ ఇవ్వడానికి.

ఇది నేను ఇంతకు ముందు వాడే బాడీ లోషన్. నా చర్మానికి కావలసినది బసంత్ మాలతేనని నేను కనుగొన్నాను.

బసంత్ మాలతి

సంపూర్ణ సౌందర్య కారిణి ఒకే ప్యాక్‌లో

పి. కె. సేన్ అండ్ కో. ప్రైవేట్ లిమిటెడ్

జబకుసుమ్ హౌస్, కలకత్తా, న్యూ ఢిల్లీ

TCP/BM 591/79 TEL